***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 12 ఆగస్టు, 2020.**

## రాజ్యాంగం, దేశ స్వతంత్రత పరిరక్షణకు
## ఈనెల 15న రాష్ట్రవ్యాపితంగా ప్రతిజ్ఞ కార్యక్రమం

భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను బలహీనపరుస్తూ, అమెరికా ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ దేశ స్వతంత్రకు భంగం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని రాష్ట్రంలో వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపునిస్తున్నాయి.

కరోనా, లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలను ఆదుకునేందుకు సమర్థమైన చర్యలు తీసుకోకపోగా రాజ్యాంగ మౌలిక సూత్రాలను బలహీనపర్చడం, తీవ్రమైన మత విభజనకు పదును పెట్టడం, ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం, పార్లమెంటు మొదలు న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం, సిబిఐ, ఇడి, తదితర రాజ్యాంగబద్ధ సంస్థలన్నిటిపై ప్రభుత్వం దాడి చేస్తూ వాటి స్వతంత్రతను దెబ్బతిస్తోంది. ప్రజాస్వామ్య హక్కులకోసం, పౌర స్వేచ్ఛ కోసం ప్రశ్నించేవారిని, ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపిన వారిని జాతి వ్యతిరేక శక్తులుగా ముద్ర వేస్తున్నది. అలాంటి ఉద్యమకారులు, మేధావులపై దేశద్రోహం కేసులు బనాయిస్తున్నది. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తున్నది. స్థూలంగా చెప్పాలంటే భారత రాజ్యాంగం కల్పించిన, ఇచ్చిన హామీలను, హక్కులను కాపాడుకునేందుకు ప్రజలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఏర్పడింది.

అదే విధంగా దేశానికి, ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే రీతిలో అమెరికాకు అధీన మిత్ర దేశంగా భారతదేశం మారుతున్నది. ఇటువంటి నేపథ్యంలో భారత రాజ్యాంగాన్ని, దేశ స్వతంత్రతను రక్షించుకునేందుకు ఈ నెల 15 రాష్ట్రవ్యాపితంగా ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టవలసిందిగా వామపక్షాలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ) | (పెనుమల్లి మధు) | సం/- (బి.బంగార్‌రావ్) |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |
| (కాటం నాగభూషణం) | (పి.వి.సుందరరామరాజు) | (జానకి రాములు) |
| యంసిపిఐ(యు) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |